క్లుప్తంగా

సీపీఆర్‌పై అవగాహన



సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని వికాస్ డిగ్రీ, పీజీ కాలేజీలో (నేషనల్ సర్వీస్ స్కీమ్)ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి సౌజన్యంతో విద్యార్థులకు నర్సింగ్ సూపరింటెండెంట్ ఈట మహేశ్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గుగ్గిళ్ల జగన్ గౌడ్, పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ మోతె తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ మంజూరు



ఎల్‌వోసీ అందజేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లికి చెందిన రేపాక రాజమల్లయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా, వైద్యకోసం ఆయనకు రూ. 2.50 లక్షల ఎల్‌వోసీని గురువారం మంజూరైంది. ఎల్‌వోసీని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. మండలకేంద్రంలో 10మందికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, నాయకులు వంగ గిరిధర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, లింగంగౌడ్, రాంరెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలుచేయాలి

ముస్తాబాద్: కాంగ్రెస్ ఎన్నికల్లో బీసీల అభివృద్ధి కోసం కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలుచేయాలని బీసీ సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ .. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీ గురుకులాలు, బీసీ స్టడీ సర్కిళ్లు తక్షణమే ఏర్పాటు చేసి విద్యను అందించాలన్నారు. బీసీలపై చిన్న చూపు చూస్తే సహించేది లేదని, ఉద్యమాలు చేపడుతామన్నారు. బీసీ నాయకులు మెంగని మనోహర్, కంచం నర్సింలు, శ్రీనివాస్, కోడె శ్రీను, పర్శరాములు, శేఖర్, చారి, బాలొల్లు, రాజు, మహేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

కేజీబీవీలో 'పోలీస్ అక్క'



కోనరావుపేట: మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మహిళా పోలీస్ సంధ్యారాణి ఆధ్వర్యంలో పోలీస్ అక్క కార్యక్రమం నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మైనర్ డ్రైవింగ్ గురించి వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోచమ్మ తల్లికి బోనాలు

రుద్రంగి: మాఘ అమావాస్య సందర్భంగా మండలకేంద్రంలో గురువారం పోచమ్మ తల్లికి చలిబోనాలు సమర్పించారు. పాడి పంటలు, పిల్లా..పాపల్ని చల్లంగ చూడు తల్లీ అంటూ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

'సామాజిక తనిఖీ ప్రజావేదిక'

కోనరావుపేట: మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం 15వ సామాజిక తనిఖీ ప్రజావేదిక గురువారం నిర్వహించారు. ఎన్నికల కోడ్ ఉండడంతో మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. దీంతో ప్రజాప్రతినిధులకు, గ్రామాల ప్రజలకు సమాచారం ఇవ్వలేదు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు జరిగిన ఉపాధి హామీ పథకంలో రూ. 4కోట్ల 30 లక్షలు కూలీలకు వేతనాల రూపంలో చెల్లించినట్లు తెలిపారు. రూ. 42 లక్షల 21వేలు మెటీరియల్ కోసం ఖర్చు చేసినట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మెటీరియల్ కోసం రూ.2 కోట్ల 19 లక్షలు, కూలీల కోసం రూ.25, 137 ఖర్చు చేసినట్లు గుర్తించి వీటికి ఆడిట్ నిర్వహించారు. వివిధ రకాలుగా కలిపి రూ. 34,191 రికవరికీ ఆదేశాలు జారీచేశారు. డీఆర్డీవో శేషాద్రి, విజిలెన్స్ అధికారి రామారావు, ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఏపీవో శ్రీనివాస్, ఎంపీవో ఆరీఫ్, పంచాయతీ రాజ్ ఏఈ అంజయ్య, క్వాలిటీ కంట్రోల్ అధికారి మనోహర్, కార్యదర్శులు, ఉపాధి హామీ ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందుతున్న కిషన్‌రావును గురువారం రాచర్ల బొప్పాపూర్‌లో ఆయనతో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ కొండాపురం బాల్‌రెడ్డి, కానిస్టేబుల్ సతీశ్ పాల్గొన్నారు.

'భగీరథ' నీరు వృథా..



సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని డీఎస్పీ(పాత ఎస్పీ ఆఫీస్) కార్యాలయం పక్కనే ప్రధాన రహదారిలో మిషన్ భగీరథ నల్లాపైపు లీకేజీ అయింది. వాటర్ ట్యాంకు నుంచి పట్టణంలోని ఇళ్లకు సరఫరా అయ్యే ప్రధాన పైపులైన్ భూగర్భంలో పగిలిపోవడంతో నీరంతా వృథాగా పోతోంది. మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ సిబ్బంది ఎవరూ సమస్యను పట్టించుకోకపోవడంతో స్వచ్ఛమైన తాగునీరు మురుగుకాలువలో కలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అదుపుతప్పితే అంతే..



గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేట నుంచి కొత్తపల్లి గ్రామానికి వెళ్లే బైపాస్ రోడ్డు మధ్యలో ఉన్న ఎగువమానేరు కుడి కాలువ బ్రిడ్జి వద్ద సైడ్ వాల్స్ ఏర్పాటు చేయలేదు. వాహనాలు అదుపుతప్పితే ప్రయాణికులు ప్రమాదాలబారిన పడే అవకాశం ఉంది. రోడ్డు సైతం గుంతలు పడి అధ్వానంగా ఉంది. దీంతో వాహనదారులకు ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. అధికారులు స్పందించి కాలువ బ్రిడ్జిపై సైడ్ వాల్స్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలంలో రైతులు ప్రతి సీజన్‌లో చేతికందిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు వ్యవసాయ పొలాల వద్ద కల్లాల ఏర్పాటు కలగానే మారింది. దీంతో రైతులు ఆరుగాలం శ్రమంచి పండించిన పంటను ప్రధాన రహదారులపై ఆరబెడుతూ ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. గ్రామానికో కల్లం చొప్పున ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా రైతుల ఇబ్బందులను గుర్తించి ధాన్యం ఆరబెట్టుకునేందుకు కల్లాలు ఏర్పాటు చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : కొమురయ్య, ఏపీవో, ఎల్లారెడ్డిపేట: సెల్‌నంబర్: 9281487044

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

అర్చకుల అభివృద్ధికి కృషిచేయాలి



మాట్లాడుతున్న అర్చక సంఘం ప్రతినిధులు

ఎల్లారెడ్డిపేట: ధూపదీప నైవేద్య అర్చకుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని నైవేద్య అర్చక సంఘం మండల అధ్యక్షుడు గొంగళ్ల ఉమాశంకర్ అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. అర్చకుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడాలన్నారు. తమకు ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు, అర్చక ఉద్యోగ బీమా కల్పించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రతినిధి తిరుణగారి వెంకటాద్రి, గౌరవ అధ్యక్షుడు కొండమచారి, మండల ఉపాధ్యక్షుడు గోపాలచారి, నవీన్‌చారి, పురుషోత్తంచారి, రవికుమార్, పరంకుశం రమేశ్ చారి, హన్మండ్లుచారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి



సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లలో గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వేములవాడ: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



చందుర్తి : ఎన్గల్‌లో చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఇల్లంతకుంట మండలకేంద్రంలో..

సిరిసిల్లటౌన్: మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగించాలని టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, దుబాల వెంకటేశం, వెంగల లక్ష్మీనర్సు, రవికుమార్, గడ్డం కిరణ్, నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లకల్చరల్: ఆల్ సీనియర్ సిటిజన్ల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సంఘం ప్రతినిధులు చేపూరి బుచ్చయ్య, డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడారు. దొంత దేవదాస్, ఇరుకుల్ల భాస్కర్, గజ్జెల్లి రాంచంద్రం, గౌరిశెట్టి ఆనందం, తడుక శ్రీహరి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ: ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణ కమిటీ చైర్మన్ కట్కూరి శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త అనిల్, మద్ది సత్యనారాయణ, కోశాధికారి అశోక్, ఉపాధ్యక్షుడు వెంకన్న, జాయింట్ సెక్రెటరీ నటరాజ్, నాగరాజు, తదితరులున్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, పసుల వెంకటి, ఏఎంసీ డైరెక్టర్లు ప్రసాద్, అల్లెపు రజినీకాంత్, మచ్చ రాజేశం, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

చందుర్తి : సనుగుల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కట్కూరి ముఖేష్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఎన్గల్‌లో కాంగ్రెస్ నాయకులు గాంధీ వర్ధంతిని నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు రామస్వామి, లాండే తిరుపతి, లింగంపల్లి సత్తయ్య, ఎనుగంటి శంకర్, గనికంటి ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీలు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతిని పలు పార్టీల నాయకులు నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, నాయకులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. రుద్రంగి లక్ష్మి నర్సింహ స్వామి ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, మాజీ జెడ్పీటీసీ గట్ల మీనయ్య, డీసీసీ కార్యదర్శులు తర్రె లింగం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, అరవింద్, తదితరులున్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, మహాత్ముడి సేవలను కొనియాడారు. పంచాయతీ ఈవో లక్ష్మణ్, నాయకులు అక్కపల్లి బాలయ్య, గౌరీశంకర్, జంగం రాజు, ఏదుల్, బంగ్ల రాజుగౌడ్, కాశీరాములు, కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ, ఎన్ఎస్ఎస్ పీవో ధర్మపురి, టాస్క్ కో ఆర్డినేటర్ శ్రావణ్, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్, పోతుగల్, నామాపూర్, గూడెం, ఆవునూర్, కొండాపూర్‌లో గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళిఅర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఎల్లాగౌడ్, రాజు, విజయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **గద్దర్‌పై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

సిరిసిల్లటౌన్: ప్రజా యుద్ధనౌక గద్దర్‌ను విమర్శించే స్థాయి బీజేపీ నేతలకు లేదని మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు అన్నారు. గురువారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, సిరిసిల్ల ఇన్‌చార్జి రాణిరుద్రమ గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని సూచించారు. లేకపోతే వారిని ప్రజల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. ప్రజల పక్షాన కొట్లాడిన గద్దర్‌పై విమర్శలు చేయొద్దని సూచించారు.

● **బూత్ కమిటీల ఏర్పాటు**

కోనరావుపేట: రామన్నపేటలో కోనరావుపేట బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో బీజేపీ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. రామన్న పేట బూత్ అధ్యక్షుడిగా సుదగోని సాయికృష్ణగౌడ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సుధాకర్, కోశాధికారి మైలారం వెంకటేశం, బీజేవైఎం మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చర్లపల్లి వామన్, గుండ శ్రీకాంత్, గుడిసె మల్లయ్య, కొలనూరు కర్ణాకర్, బుర్ర ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు పెద్ద ఆంజనేయులు, సుధాకర్, అక్షయ రెడ్డి, వేణు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

● **బిక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలి**

ఇల్లంతకుంట: మండలంలోని అనంతారం బిక్కవాగుపై ఉన్న బ్రిడ్జిని పూర్తిచేయాలని రాష్ట్ర ఏబీవీపీ నాయకుడు అక్కెం నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ. 2017 లో రూ.3కోట్లతో పనులు ప్రారంభించి ఇప్పటివరకు పూర్తి చేయకపోవడంతో ప్రయాణికులు బ్రిడ్జిపై భయం భయంగా రాకపోకలు సాగిస్తున్నారన్నారు. త్వరగా బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపాలన్నారు.

● **గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం సిగ్గుచేటు**

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు 420 హామీల పేరుతో వినతి పత్రం ఇవ్వడం సిగ్గుచేటని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా, బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. నాయకులు గిరిధర్‌రెడ్డి, గౌస్, లింగంగౌడ్, బాల్‌రెడ్డి, చెన్ని బాబు, బుచ్చాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

● **విజయవంతం చేయాలి**

రుద్రంగి: ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు–వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటస్వామి, ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు ఎలగందల భిక్షపతి మాదిగ కోరారు. గురువారం మండలకేంద్రంలోని అంబేడ్కర్ యువజన సంఘంలో మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు.

హామీలు అమలుచేయాలి



కోనరావుపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు



ముస్తాబాద్‌లో ..

వేములవాడ: ప్రజాపాలన పేరుకే పరిమితమైందని, ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందడం లేదని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. పట్టణంలోని గాంధీనగర్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రమిచ్చి నిరసన తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, నరాల శేఖర్, గోలి మహేశ్, జోగిని శంకర్, బత్తుల దేవరాజు, కొండ కనుకయ్య, మిర్యాల సంతోష్, గజ్జెల రమేశ్, సంతోష్ తదితరులు ఉన్నారు.

చందుర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య అన్నారు. మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదైనా హామీలు నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, సింగిల్‌విండో అధ్యక్షుడు తిప్పని శ్రీనివాస్, సెస్ మాజీ డైరెక్టర్ సంటి బాపురావు, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అంతకముందు గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళి అర్పించారు. మాజీ ఎంపీపీ మానస, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేయాలని బీఆర్ఎస్ నాయకులు కోనరావుపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, మాజీ సర్పంచులు గోపు పర్శయ్య, కదిరె శ్రీనివాస్, నిషాని రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్వర్,భరత్, సుమతి, బాలయ్య, నర్సయ్య, మనోహర్, సత్యం పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: ప్రభుత్వం హామీలు అమలుచేయాలని జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళి అర్పించి వినతిపత్రం అందించారు. సెస్ డైరెక్టర్ మల్లు గారి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు కట్ట వెంకటరెడ్డి, గొడిశెల జితేందర్ గౌడ్, సిద్ధం శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుడిలోకి చెప్పులతో వెళ్లేందుకు యత్నం

- అడ్డుకున్న అధికారులు, అర్చకులు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

వేములవాడ/వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం శ్రీహనుమాన్ ఆలయంలోకి ఓ వర్గానికి చెందిన వ్యక్తి చెప్పులు వేసుకొని వెళ్లేందుకు ప్రయత్నించగా ఆలయ అధికారులు, అర్చకులు అడ్డుకున్నారు. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. సదరు వ్యక్తి మతిస్థిమితం సరిగ్గా లేనందున హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

ఆలయాలకు రక్షణ కల్పించాలి

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తి చర్యలతో ఆలయ అపవిత్రమైందని, వెంటనే ఆలయాలకు రక్షణ కల్పించాలని వీహెచ్‌పీ నాయకులు కోరారు. గురువారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అగ్రహారంలో జరిగిన ఘటనపై శివదీక్ష సేవా సమితి ఖండించింది. ఇలాంటి ఘటనలు శోచనీయమని నాయకులు రాపెల్లి శ్రీధర్, గుంటి కనకయ్య, చేపూరి రవీందర్, ఉప్పుల శ్రీ నివాస్, బండ చందు, విశాలస్వామి, మనీశ్ అన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం



చందుర్తి: సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



వేములవాడ రూరల్ : బొల్లారంలో..

చందుర్తి: మండలంలోని ఎన్గల్–మర్రిగడ్డ మధ్య పంచాయతీరాజ్ శాఖ రోడ్డు భారీ వర్షాలకు దెబ్బతింది. మూడేళ్లు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించగా నిధులు మంజూరుకాలేదు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రోడ్డు నిర్మాణానికి రూ. కోటి50లక్షలు మంజూరు చేయించడాన్ని హర్షిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ చిత్రపటానికి ఎన్గల్ గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. మాజీ సర్పంచులు లింగంపల్లి సత్తయ్య, ఎనుగంటి శంకర్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, పొద్దు పొడుపు లింగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, సనుగుల మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: మండలంలోని బొల్లారం - మామిడిపల్లి ప్రధాన రోడ్డునుంచి గ్రామ వాటర్ ట్యాంక్ వరకు రూ.1.05 కోట్లు రోడ్డుకు మంజూరయ్యాయి. అయ్యోరుపల్లి సీసీరోడ్డు కోసం రూ.కోటి మంజూరుచేశారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తూ ప్రభుత్వ విప్ ఆ ది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఇక్కడ ఇరువాల మల్లేశం, బాలసాని దశరథం, పరశురాం, టెంకురాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన

వేములవాడరూరల్: గాంధీ వర్ధంతి సందర్భంగా మండలంలోని హన్మాజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామస్తులకు పలు వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రధానంగా స్పర్శ్ లెప్రసీ అవర్నెస్, కుష్టువ్యాధిపై అవగాహన కలిపించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుష్టు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ముస్తాబాద్: కుష్టు రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో గురువారం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ కుష్టువ్యాధి లక్షణాలు కనిపించగానే సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సంప్రదిం చాలన్నారు. సూపర్‌వైజర్ వెంకటేశంచారి, ఈవో రమేశ్, నాయకులు గుండెల్లి శ్రీను, గజ్జెల రాజు, శ్రీధర్‌రెడ్డి, శీల ప్రశాంత్, భాను, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగిలో..



ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యసిబ్బంది, ప్రజలు

రుద్రంగి: రుద్రంగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్యసిబ్బంది, ప్రజలకు కుష్టువ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కుష్టువ్యాధి నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాందాస్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వివక్ష లేని సమాజం కోసం కృషిచేయాలి



బోయినపల్లి: మాట్లాడుతున్న సుధాకర్

బోయినపల్లి: వివక్షలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు కొట్టెపెల్లి సుధాకర్ పేర్కొన్నారు. గురువారం బోయినపల్లిలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. సమాజంలో అసమానతలు లేకుండా ఉండేందుకు కృషి చేయాలన్నారు. తహసీల్దార్ కాలె నారాయణరెడ్డి, ఎస్సై దూలం పృథ్వీధర్‌గౌడ్, ఎంఎఓ కే.ప్రణిత, ఆర్‌ఐ బాలయ్య తదితరులు ఉన్నారు.

వేములవాడరూరల్: గ్రామాల్లో మూఢ నమ్మకాలను వీడాలని వేములవాడ రూరల్ ఎస్సై మారుతి సూచించారు. మండలంలోని బొల్లారంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ అధికారులు, పంచా యతీ కార్యదర్శి, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామాజీపేటలో.



ఇల్లంతకుంట: రామాజీపేటలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ పసుల బాలరాజు, కానిస్టేబల్ రాజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు